
ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
06-01-2025
సోమవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 116 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి



## గ్రూప్-1 ఉద్యోగాల నియామక
# ప్రక్రియ పూర్తి చేస్తాం

**తెలంగాణలో యువతీ యువకులకు అండగా నిలవాలన్న లక్ష్యంతో జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహాత్మ జ్యోతీరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన రాజీవ్ గాంధీ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా UPSC సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సింగరేణి సౌజన్యంతో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేశారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

సివిల్స్ లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కాదని, ప్రోత్సాహకంగా భావించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని వివరించారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఏపీ సహా తెలంగాణ ఏర్పడిన 14 ఏళ్లుగా గ్రూప్ 1 నిర్వహించలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందుకు ఉన్న అడ్డంకులు, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామన్నారు. వచ్చే మార్చి 31 లోగా గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నామని చెప్పారు. సాధించాలన్న పట్టుదల ఉంటేనే విజయం వరిస్తుందని, ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలని

...మిగతాది 2 లో

## చర్లపల్లి టెర్మినల్
# ప్రారంభం నేడే


**వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ**
**30 ప్రత్యేక రైళ్లు చర్లపల్లి నుంచి ప్రారంభం**




**జయభేరి, హైదరాబాద్/న్యూఢిల్లీ:**

భాగ్యనగరం సిగలో ముస్తాబైన మరో మణిహారం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ. 413 కోట్ల వ్యయంతో, పర్యావరణ అనుకూలంగా నిర్మించిన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్‌ను ప్రధాని మోదీ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారని ప్రధాని కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, సహాయ మంత్రులు సోమన్న, బండి సంజయ్, మంత్రి శ్రీధర్‌బాబు, దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొననున్నారు. వాస్తవానికి గతేడాది డిసెంబర్ 28నే టెర్మినల్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో వారం రోజులు సంతాప దినాలుగా కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఈ టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటం వల్ల ప్రయాణికులు నగరంలో ఎక్కడి నుంచైనా సులువుగా ఈ స్టేషన్‌కు చేరుకొనే వీలుంది. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక

...మిగతాది 2 లో



## జనవరి 20 నుంచి
# భూముల రీసర్వే

**త్వరలో 22ఏ భూములపై నిషేధం ఎత్తివేత**
**సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**జయభేరి, విజయవాడ, జనవరి 5:**

వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే చేసిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తే లక్షా 80 వేల ఫిర్యాదులు వచ్చాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా 22ఎ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని ఆరోపించారు. అందుకే త్వరలో 22ఎ భూములపై నిషేధాన్ని ఎత్తివేసి, ఈసారి పకడ్బందీ రీసర్వే చేపడుతుందని ప్రకటించారు. పేదలకు, అసలైన భూ యజమానులకు మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏపీలో 22ఎ భూములపై నిషేధం ఎత్తివేస్తామన్నారు. గత ప్రభుత్వంలో 22ఎ దుర్వినియోగం చేశారన్నారు. 22ఎ జాబితా నుంచి 4.5 లక్షల ఎకరాలను తప్పించారన్నారు. 7 వేల ఎకరాలను అక్రమంగా రిజిస్టర్ చేశారని ఆరోపించారు. నాటి భూ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే 22ఎ భూముల పై నిషేధం ఎత్తివేస్తామని ప్రకటించారు. జనవరి 20వ తేదీ నుంచి భూముల రీ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు

...మిగతాది 2 లో

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

2 లో

## రెడ్డి ఒక కులం కాదు
# ఒక బిరుదు

**ఘనంగా రెడ్డి సంఘం చెంగిచెర్ల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం**
**హాజరైన స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మంద సంజీవరెడ్డి**




2 లో

# నమ్మకం పట్టుదలతో ముందుకు వెళ్లాలి

3 లో

## అక్రమ నిర్మాణాలపై
# హైడ్రా కొరడా

**అయ్యప్ప సొసైటీలో ఐదంతస్తుల భవనం కూల్చివేత**



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ మాదాపూర్ లోని అక్రమ కట్టడాన్ని హైడ్రా కూల్చివేస్తుంది. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారిని ఆనుకొని అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేసింది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝళిపిస్తుంది. మాదాపూర్‌లోని అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తుంది. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారిని ఆనుకొని అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో హైడ్రా

...మిగతాది 2 లో

## మన సానుకూల దృక్పథమే మన బలం

- ‘ఆప్టా కేటలిస్ట్’సదస్సులో సినీ నటుడు చిరంజీవి

**జయభేరి, హైదరాబాద్:**

‘ఆంట్రప్రెన్యూర్‌షిప్’ అంటే స్పెల్లింగ్ కూడా నాకు తెలీదు. దాని గురించి పెద్దగా మాట్లాడలేను. నా గురించి చెప్తా. తిరుగులేని మనిషి అనే సినిమా ఎన్టీఆర్‌తో చేస్తే ఫ్లాప్ అయ్యింది. తర్వాత డేట్లు చెప్పిన వ్యక్తి సినిమా నుంచి నన్ను తీసేశారు. ఏమైందంటే సినిమా పోయింది కదా అన్నారు. ఆ పరిస్థితుల్లో కుంగిపోయాను.

...మిగతాది 3 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా

డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేసింది. గత ఏడాదే ఈ భవనానికి జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు ఇచ్చారు. అనంతరం హైకోర్టు కూడా ఈ భవనం అక్రమ కట్టడమని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శనివారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ భవనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది ఆదివారం కూల్చివేత చేపట్టారు. ఈ బిల్డింగ్ మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య మాధపూర్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేత చేపట్టింది. హైడ్రా అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేసేందుకు భారీ క్రేన్‌లను మోహరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.
హైడ్రా కూల్చివేతల పర్వం కొనసాగుతోంది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజీలోని అయ్యప్ప సొసైటీలో 684 గజాలలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం పరిశీలించారు. జీహెచ్ ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా.. సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై ఫిర్యాదులు అందాయి. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి అయ్యప్ప సొసైటీలోని వంద ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న కట్టడాన్ని ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. అక్కడికక్కడే జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను రంగనాథ్ పరిశీలించారు.
అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని రంగనాథ్ తీవ్రంగా పరిగణించారు. ఈ అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చివేస్తున్నట్టు 14.2.24న షోకాజ్ నోటీసులను జీహెచ్ ఎంసీ జారీ చేసిందని... అలాగే 26.2.24న స్పీకింగ్ ఆర్డర్ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు కూడా రిట్ పిటిషన్ నంబరు 10030 ఆఫ్ 2024 పై స్పందిస్తూ అక్రమ నిర్మాణమని నిర్ధారించడమే కాకుండా చర్యలు తీసుకోవాలని 19.04.24 తేదీన ఆదేశించిందని చెప్పారు. హైకోర్టు ఆర్డర్‌ను ఆధారంగా తీసుకుని 13.06.2024 తేదీన ఇదే భవనం అక్రమమని జీహెచ్ఎంసీ కొంత భాగాన్ని కూల్చివేసిందని రంగనాథ్ వివరించారు. ఇవేవీ పట్టించుకోకుండా నిర్మాణాన్ని కొనసాగించారంటూ స్థానిక అధికారుల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం నేడే

హంగులతో చర్లపల్లి రెండవ ప్రవేశద్వారం, నూతన రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. స్టేషన్‌లో 6 టికెట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేక విశ్రాంతి గదులు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఉంది. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారెంట్, విశ్రాంతి గదులు ఉన్నాయి. ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా 12 మీటర్ల వెడల్పుతో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జితోపాటు 6 మీటర్ల వెడల్పుతో మరో బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. మొత్తం 9 ప్లాట్‌ఫాంలలో 7 లిఫ్టులు, 6 ఎస్కలేటర్లు ఉన్నాయి. రైళ్ల నిర్వహణ కోసం ఆధునిక కోచ్ డిపోను కూడా నిర్మించారు. బస్‌బేతోపాటు కార్లు, బైక్‌లను నిలిపేందుకు విశాల పార్కింగ్ సదుపాయం కల్పించారు. సికింద్రాబాద్-చర్లపల్లి, బొల్లారం-చర్లపల్లి, ఫలక్‌నుమా-చర్లపల్లి, లింగంపల్లి-చర్లపల్లి, మేడ్చల్-చర్లపల్లి స్టేషన్‌ల మధ్య త్వరలో ఎంఎంటీఎస్ సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ఈ రైళ్ల రాకపోకలు, సమయపాలనపై కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే రాయగడ రైల్వే డివిజన్ భవనానికి ప్రధాని మోదీ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పరిసర ప్రాంతాల్లో రైల్వే అనుసంధానం మెరుగుపడటంతోపాటు సామాజిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ప్రధాని కార్యాలయం పేర్కొంది. మరోవైపు 742.1 కి.మీ. మేర కొత్తగా ఏర్పాటు చేసిన జమ్మూ రైల్వే డివిజన్‌ను మోదీ ప్రారంభించనున్నట్లు తెలిపింది. సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల మధ్య 52 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. సోమవారం నుంచి ఈ నెల 17 వరకు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ముఖ్యంగా ఈ నెల 9 నుంచి 13 మధ్య ఎక్కువ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. ఈ రైళ్లలో సుమారు 30 రైళ్లను చర్లపల్లి నుంచి నడిపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. చర్లపల్లి-తిరుపతి (07077/ 07078), చర్లపల్లి-తిరుపతి (02764/02763), చర్లపల్లి-నర్సాపూర్ (07035/07036), చర్లపల్లి-నర్సాపూర్ (07033/07034), చర్లపల్లి-కాకినాడ (07031/ 07032), చర్లపల్లి-శ్రీకాకుళం రోడ్డు (07041/07042) తదితర రైళ్లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించనున్నాయి. అలాగే కాచిగూడ-తిరుపతి, సికింద్రాబాద్-కాకినాడ, కాచిగూడ-శ్రీకాకుళం రోడ్డు, నాందేడ్-కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు.
ప్రస్తుతం గోరఖ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ మార్చి 12 నుంచి గోరఖ్‌పూర్-చర్లపల్లి మధ్య రాకపోకలు సాగించనుంది. ఈమేరకు గోరఖ్‌పూర్-చర్లపల్లి (12589/12590) 12న ఉదయం 6:35 గంటలకు గోరఖ్‌పూర్ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు చర్లపల్లి చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో 13న రాత్రి 9:45 గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి మర్నాటి ఉదయం 6:40 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకోనుంది.

**సిటీ బస్సులు ఇలా..**

ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి (250సీ) బస్సు ప్రతి 10 నిమిషాలకు ఒకటి అందుబాటులో ఉంది. బోరబండ నుంచి చర్లపల్లికి (113 రూట్) సిటీ బస్సు సదుపాయం ఉంది. ఉప్పల్ నుంచి చెంగిచెర్ల మీదుగా చర్లపల్లికి రెండు రోజుల్లో సర్వీసులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు అనుగుణమైన వేళల్లో మరిన్ని బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

## ఉద్యోగాల నియామక ప్రక్రియ పూర్తి చేస్తాం

ఆకాంక్షించారు. రేపటి భవిష్యత్తులో మీరు భాగస్వామ్యం కావాలని, అత్యధికంగా సివిల్ సర్వీసెస్ సాధించి తెలంగాణ ముందు భాగంలో నిలపాలని ఆకాంక్షించారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని, సివిల్స్ సర్వీసెస్‌లో దేశంలోనే అత్యధికంగా ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలంగాణ చేరుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. ఇదే వేదికగా సింగరేణి సిబ్బందికి ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రతి కార్మికుడికి 1.25 కోట్ల ప్రమాద బీమా భద్రత కల్పించడానికి సంబంధించి Singareni సంస్థకు బ్యాంకు అఫ్ బరోడా మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సమయంలో సింగరేణి చైర్మన్, సీఎండీ N.బలరాం IRS, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

## జనవరి 20 నుంచి భూముల రీసర్వే

పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏపీలో 1.88 కోట్ల ఎకరాల భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నాయని ఇటీవల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వీటిలో దేవదాయ, ప్రభుత్వ భూములు, ఇతర కేటగిరీ భూములు ఉన్నాయన్నారు. దేవదాయ, ప్రభుత్వ భూములు మినహా పేదలకు నివేశనా స్థలాలు, సాగు పట్టాలుగా ఇచ్చినవి దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికీ 22ఏలోనే ఉన్నాయన్నారు. దీంతో పేదలకు లబ్ధి కలిగించాలన్న ఉద్దేశంతో వాటిని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వైసీపీ హయాంలో పేదల భూములను కొట్టేయాలనే ఉద్దేశంతో అక్రమంగా కొందరి భూములను 22ఏలో చేర్చారన్నారు. 22ఏ కేటగిరీపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులలో ముఖ్యంగా 32 రకాల అర్జీలు వస్తున్నాయని, ఆర్ఓఆర్‌కు సంబంధించి 1.01 లక్షల అర్జీలు, సర్వే వివాదాలపై 7 వేల అర్జీలు వచ్చాయన్నారు. ఈ నెల 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని మంత్రి తెలిపారు. అప్పటి నుంచి 45 రోజుల లోపు ఈ సదస్సుల్లో వచ్చిన గ్రీవెన్స్ ను పరిష్కరిస్తామని చెప్పారు. ఈనెల 20 తేదీ నుంచి రీసర్వేను తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని రీసర్వే చేస్తామని, ఇందులో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటారని చెప్పారు. ఎలాంటి హడావిడి లేకుండా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు మాత్రమే ఒక టీమ్ రీ సర్వే చేస్తుందని చెప్పారు. రీ సర్వే జరిపిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే లక్షా 80 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ కూడా పరిష్కరించి వారికి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు. మిగిలిన వారికి సంక్రాంతి పండుగ తర్వాత కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూర్ కోడ్ ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. అలాగే ఈనామ్, ఎస్టేట్ బూములను సెటిల్ చేసి పట్టాలు ఇవ్వాలని పలువురు కోరారు. ఫారెస్ట్, రెవెన్యూ భూముల మధ్య స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న సామాన్యులకు వెంటనే రెగ్యూలరైజ్ చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

### వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు, లబ్ధిదారుల ఎంపికపై సర్వత్రా ఆసక్తి

**భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నెలలోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. అయితే అమలుపై రైతుల్లో అప్పుడే సందేహాలు మొదలయ్యాయి.**

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త ప్రథకానికి శ్రీకారం చుట్టనుంది. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభిస్తామని శనివారం కేబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు ఇస్తామని ప్రకటించారు. ఈ పథకంపై ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. రైతు కూలీలకు ఏటా రెండు విడతల్లో రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ 26న ఈ స్కీమ్ ప్రారంభిస్తామని చెప్పారు. అనుకోని కారణాలతో ఈ పథకం ప్రారంభం వాయిదా పడింది. కేబినెట్‌లో నిర్ణయం అనంతరం జనవరి 26 నుంచి ఈ స్కీమ్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తాను పాదయాత్ర చేసిన సమయంలో కౌలు రైతుల కష్టాలు తెలుసుకున్నానని, అందుకే భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిపారు. అయితే ఈ పథకం అమలుకు ప్రభుత్వం ఏ ప్రాతిపదికన రైతు కూలీలను గుర్తిస్తుంది. కేవలం రైతు కూలీలకే ఇస్తారా? కౌలు రైతులకు కూడా ఇస్తారా? ఒకేసారి ఇస్తారా? ఏడాది రెండుసార్లు ఇస్తారా? ఇలా అనేక రకాల అనుమానాలు రైతుల్లో మొదలయ్యాయి. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపైనే చర్చ మొదలైంది.

**అప్పడే చర్చలు మొదలు?**

భూములున్న వారు...సేద్యం చేయలేక కౌలుకు ఇస్తుంటారు. కౌలు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం ఇస్తే...ఆ భూములకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తారా? అనే అనుమానం రైతుల్లో వ్యక్తం అవుతోంది. భూమి లేని వ్యవసాయ కూలీలని ప్రభుత్వం ప్రకటించినా... వీరిని ఏ విధంగా గుర్తిస్తారో? విధివిధానాలపై చర్చలు మొదలయ్యాయి. ప్రభుత్వ ప్రకటన వ్యవసాయ కూలీలకు ఆనందం కలిగిస్తున్నా...కౌలుకు భూములిచ్చిన రైతులు మాత్రం ఆందోళనలో ఉన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏ ప్రాతిపదికన ఇస్తారనేది దానిపై చర్చమొదలైంది. ముఖ్యంగా కౌలు రైతులను ఎలా గుర్తిస్తారో? అని సర్వత్రా ఉత్కంఠ మొదలైంది. ఒకే భూమికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వస్తుందా? రైతు భరోసా ఇస్తే కౌలు భరోసా నిలిచిపోతుందా? ఇలాంటి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భూములన్న ఉన్న రైతులకు, భూమి లేని వ్యవసాయం చేసే రైతులకు రూ.12 వేలు ఇస్తే, ఈ పథకాలను కొందరు ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుందని కూడా చర్చలు మొదలయ్యాయి. మరికొన్ని రోజుల్లో ఈ పథకంపై విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది. రైతుల సందేహాలను తీర్చే విధంగా, అన్ని విధాలుగా రైతులు, కౌలు రైతులను ఆదుకునేలా ఈ పథకం అమలు ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో సభ్యులై ఉండి, కూలిపనులకు వెళ్తున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తింపజేస్తారని మరో ప్రచారం జరుగుతోంది.

# రెడ్డి ఒక కులం కాదు ఒక బిరుదు

### ఘనంగా చెంగిచెర్ల రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

### హాజరైన స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మంద సంజీవరెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల రెడ్డి సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున విద్యా జ్యోతి హై స్కూల్ ప్రాంగణంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బారసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జిల్లెల సంజీవరెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య, మోదుగుల శేఖర్ రెడ్డి, ఎడ్ల దీపకరన్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు బి శ్రీనివాస్ రెడ్డి, కె శశిధర్ రెడ్డి, రామ్ రెడ్డి, సురేఖ వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రఘు తిరుపతిరెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# నమ్మకం పట్టుదలతో ముందుకు వెళ్లాలి




✍ జయభేరి, కాప్రా :

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్ నానో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కెరియర్ కౌన్సిలర్ అండ్ మోటివేషనల్ స్పీకర్ వై.శ్రీనివాస్ గారి ప్రేరణాత్మక ఉపన్యాసంతో నిర్వహించిన కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాస కొత్తగా చేసినటువంటి కెరియర్ కౌన్సిలర్ వై శ్రీనివాస్ చెప్పినటువంటి మాటలు స్థానిక ప్రజల్ని యువతను ఎంతో ఆకట్టుకోగా, జీవితానికి సంబంధించి ఎలాంటి సమయాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి జీవితాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మనలో మార్చుకోవాల్సిన విషయాలు తీసుకోవాల్సిన నిర్ణయాలు ఎలా ఉండాలి అని, నమ్మకం పట్టుదలతో ముందుకు వెళ్లాలని ప్రేరణాత్మక అందరినీ ఆకట్టుకున్నారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో యువతకు ఇలాంటి మోటివేషనల్ స్పీచ్ లు ఎంతో అవసరమని వాళ్లు విద్య, ఉద్యోగం ఇలాంటి భవిష్యత్తు నిర్ణయాల పైన ఒక నమ్మకాన్ని కల్పించుకుంటూ పట్టుదలతో ముందుకు వెళ్లే ఆస్కారం ఎంతో ఉంటుందని ఇలాంటి కౌన్సిలింగ్ సెమినార్లు నిర్వహించడం చాలా మంచి నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు, కార్యవర్గం స్థానిక యువత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



▶▶ మొదటిపేజీ తరువాయి

## మన సానుకూల దృక్పథమే మన బలం

ఐరన్ లెగ్ అనే పేరొస్తుందని భయపడ్డా. ఆకాశంలో గద్ద గుర్తొచ్చింది. అది కొంతవరకే కష్టపడి ఎగరాలి. తర్వాత గాలితో పాటు సునాయాసంగా పైకి ఎగరగలుగుతుంది. నన్ను నేను అలా మార్చుకోవాలని అనుకున్నా. నన్ను వద్దు అనుకున్న వ్యక్తి తోనే ఎన్టీఆర్ కంటే ఎక్కువ చిత్రాలు తీసేలా మలచుకున్నా. పరిస్థితులు ఎలా ఉన్నా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. మన సానుకూల దృక్పథమే మనకు బలం..'అని ప్రముఖ నటుడు చిరంజీవి చెప్పారు. ఆదివారం హైటెక్స్‌లో ఆప్టా (అమెరికన్ ప్రోగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్) కేటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**దక్షిణాది రాజ్‌కపూర్ ఫ్యామిలీగా పేరు తెచ్చుకున్నాం**

'విమర్శించే వారు మన గురించి ఆలోచన చేసే విధంగా మనం ఉండాలి. సినిమాల్లోకి కొత్తవారు వస్తారు. టాలెంట్ ఉంటే నడిచిపోతుందనుకుంటారు. అది సెకెండరీ. ప్రవర్తన బాగుండాలి. నైపుణ్యంతో పాటు వ్యక్తిత్వం ఉండాలి. ఎన్టీఆర్ తర్వాత నేనే టాప్‌లో నిలిచా. కానీ స్థానం కోసం ఏనాడూ ఆరాట పడలేదు. మన కుటుంబంలో 9 మంది నటులు ఉన్నారు. రాజ్‌కపూర్ కుటుంబంలా మన కుటుంబం ఉండాలని పవన్ అన్నాడు. అన్నట్టుగానే దక్షిణ భాతర దేశపు రాజ్‌కపూర్ ఫ్యామిలీగా పేరు తెచ్చుకున్నాం..'అని చిరంజీవి చెప్పారు. అంతకుముందు జరిగిన ప్యానల్ చర్చలో పలువురు సభ్యులు మాట్లాడారు. ప్రతి ఒక్కరిలోనూ ఒక పారిశ్రామికవేత్త ఉంటాడని అన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించడం, దాన్ని విజయవంతం చేయడానికి విశ్వాసం, దూర దృష్టి, సహనం, స్వీయ క్రమశిక్షణ, సంకల్పం ఉండాలన్నారు. పోటీతత్వం లాంటి వాటిని ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ఉద్యోగులకు టీం, యాజమాన్య బాధ్యతలు అప్పగించడం వల్ల మరింత అంకితాభావంతో పనిచేస్తారని తెలిపారు. చిత్ర పరిశ్రమలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్యానలిస్టులు అభిప్రాయపడ్డారు. కేటలిస్ట్ బిజినెస్ పిచ్ పోటీలో టాప్ 5 స్టార్టప్‌లు ఫైనల్‌కు చేరుకున్నాయి. అందులో ముగ్గురిని విజేతలుగా ప్రకటించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఆప్టా చైర్మన్ సుబ్బు కోట, బిజినెస్ ఫోరం చైర్మన్ రమేష్, కన్వీనర్ సాగర్, కమిటీ సభ్యులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మనీ మంజరిసాగర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి 5 డివిజన్ కార్పొరేటర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నరసింహ, బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సమత యాదవ్, సంఘ సహాయ కార్యదర్శి కలకుంట్ల గౌతమి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కమిటీ చీఫ్ అడ్వైజర్ తోటకూరి లక్ష్మీ జంగయ్య, అడ్వైజర్ రాపోలు సువర్ణ సింగిరెడ్డి మంగమ్మ, ఎక్స్ వార్డ్ నెంబర ప్రధాన కార్యదర్శి డి విమల, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత రెడ్డి, పాల్గొన్నారు.

✍ జయభేరి, మేడిపల్లి

# పది ఏండ్ల సమస్యకు స్వస్తి

- ప్రతి ఇంటికి మంచినీరు అదెలా చేస్తాం
- మాజీద్ పూర్ మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన ప్రజయ్ హోమ్ అసోసియేషన్
- ప్రజా సేవే లక్ష్యం రాజకీయం అంటే ప్రభుత్వ నిదులే కాదు సొంత నిధులు పెట్టి ప్రజలకు అండగా ఉండలి అశోక్
- సొంత నిధులతో మోటార్ ను ఏర్పాటు చేస్తానని హామీ

✍ జయభేరి, జనవరి 5:



శామీర్ పేట లోని ప్రజయ్ హోమ్స్ కాలనీలో గత కొన్ని రోజుల నుండి మంచినీటి సరఫరా కాకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాగా ఈ సమస్యను గ్రామ మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డికి తీసుకువెళ్ళడంతో వెంటనే స్పందించిన ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అవసరాలు దృష్ట్యా మంచినీటి కష్టాలు తీర్చడానికి పంచాయతీ కార్యదర్శి పలు సలహాలు సూచనలు చేశారని తెలిపారు. అయితే తన సొంత డబ్బులతో మంచినీటి సమస్య పరిష్కారానికి గాను అవసరమైన ఎలక్ట్రిక్ మోటార్ ను కొనుగోలు చేసి కాలనీవాసుల నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుంకి బిక్షపతి, వీరయ్య గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో మున్నూరు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి : సర్దార్ పుట్టం పురుషోత్తం రావు

✍ జయభేరి, జనవరి 5:



మున్నూరు కాపులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలని సర్దార్ పుట్టం పురుషోత్తం రావు అన్నారు. మేడ్చల్ జిల్లా కీసర లో శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మున్నూరు కాపు కులస్థులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మున్నూరు కాపులకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వరరావు పటేల్, కోశాధికారి మల్యాల రమేష్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, కర్ర వెంకన్న పటేల్, ఏనుగు వెంకటేశ్వర్లు పటేల్, సంద ముత్తన్న పటేల్, లక్ష్మీకాంతయ్య పటేల్, కంభం కనకయ్య పటేల్, చందుపట్ల రాజు పటేల్, పోగుల ఆంజనేయులు పటేల్, గంధం వెంకన్న పటేల్, రాచమల్ల లక్ష్మణ్ పటేల్, తోట నరేష్ పటేల్, ఉప్పు వీరేష్ పటేల్, రామ్ శెట్టి వెంకటేష్ పటేల్, చేపూరి సుధాకర్ పటేల్, గండ్ర కమలాకర్ పటేల్, అనిల్ పటేల్, కడుదుల శ్రీకాంత్ పటేల్, కంటే సాయన్న పటేల్, తాటిశెట్టి రాజయ్య పటేల్, దేగల కృష్ణ పటేల్, మాడిశెట్టి నరేంద్ర పటేల్, టైగర్ రాజలింగం పటేల్, నరేష్ పటేల్, సుధాకర్ పటేల్, శోభన్ పటేల్, మహేంద్ర భూపతి పటేల్, రాజు పటేల్, ఆదినారాయణ పటేల్, గోసుల శ్రీనివాస్ పటేల్, పూల వెంకటేష్ పటేల్, ఆవుల శ్రీనివాస్ పటేల్, విశాల్ పటేల్, నరేష్ పటేల్, మల్లేష్ పటేల్, నారాయణ పటేల్, నరసింహులు పటేల్, వెంకటరమణ పటేల్, శ్రీకాంత్ పటేల్, అశోక్ పటేల్ దాసన్న తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ మహిళా సెల్ రాష్ట్ర సెక్రటరీగా కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్

✍ జయభేరి, దేవరకొండ :



అఖిల భారత యాదవ మహాసభ మహిళా సెల్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన మునిసిపల్ కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్ ను నియమించారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ నియామక పత్రం అందజేశారు. నూతనంగా నియామకమైన కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్ ను దేవరకొండ యాదవ సంఘం ప్రముఖులు పూలమాలలతో శాలువాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళా మోర్చా యాదవ సంఘం కమిటీలో రాష్ట్ర సెక్రటరీగా దేవరకొండ ఆడబిడ్డ నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు,మహిళా సమస్యలపై పోరాడుతూ,మహిళలకు న్యాయం చేస్తూ యాదవ సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. భవిష్యత్తులో అంచెలు అంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర సెక్రటరీగా నియమించిన యాదవ సంఘం సోదరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవ సంఘం పెద్దలతో సలహాలు సూచనలు తీసుకుంటూ యాదవ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.యాదవులంతా ఐకమత్యంగాఉండి రాజకీయంగా ఆర్థికపరంగా ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘము మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య యాదవ్, చందంపేట మండల అధ్యక్షులు శవ్వ నారాయణ, నేరేడు గుమ్ము మండల అధ్యక్షులు గడ్డం వెంకటయ్య, నగర అధ్యక్షులు బచ్చనమోని వెంకటయ్య యాదవ్, విద్యావంతుల వేదిక అసెంబ్లీ కన్వీనర్ నేతల వెంకటేష్ యాదవ్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ శవ్వ వెంకటయ్య యాదవ్, మండల అధ్యక్షులు మాడెం రాములు యాదవ్, డిండి మండల మాజీ అధ్యక్షులు నక్క వెంకట్ యాదవ్, మాజీ ఎంపిటిసి ముత్యాల శేఖర్, నల్లగాసు విజయ్ కుమార్, సీత శ్రీను, ఉడుత సలేశ్వర్, గడ్డం రమేష్, జక్కుల శ్రీనివాసులు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

✍ జయభేరి, పరకాల, జనవరి 05:

ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లుకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిదన్నారు. ఇప్పటివరకు పరకాల నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోయిన రైతులకు 863 ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. మోడల్ ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ హౌస్ యొక్క ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి ఇంటి నిర్మాణం ఉంటుందని అన్నారు.

## కరాటే పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది




✍ జయభేరి, పరకాల, జనవరి 05:

పరకాల పట్టణ కేంద్రంలోని మయూరి గార్డెన్లో ఆదివారం రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరాటే పోటీలకు నిర్వహిస్తున్న నిర్వాహకులను, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయామం, ఆత్మ రక్షణ క్రీడల్లో ప్రవేశం ఎంతైనా అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

- కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



✍ జయభేరి, హన్మకొండ, జనవరి 05:

ఆదివారం కాజిపేట మండలం మడికొండ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో పాల్గొని నూతన సంవత్సర డైరీని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద పిల్లల చదువు కోసం ప్రతీ సంవత్సరం సంఘానికి 50 వేల రూపాయలను ఇస్తానని అన్నారు. అల్లాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులు హనుమా రెడ్డి, చాడ సునీల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వసుంధర, సత్యనారాయణ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి, వరద రెడ్డి, తిరుమల రెడ్డి, సీతారాం రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, కన్నా రెడ్డి, వీరా రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క




✍ జయభేరి, హన్మకొండ జనవరి 05:

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాధపురంలో గ్రామంలో రూ 8 కోట్ల 40 లక్షలతో నిర్మించే మూడు 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లకు ఆదివారం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడితే.. ఉద్యమాలు ఉవ్వెత్తున లేపుతాం

■ ఫిబ్రవరి 7న హైదారాబాద్ లో జరగనున్న లక్ష డప్పులు- వేయి గొంతికల కార్యక్రమం విజయవంతం చేయండి

జయభేరి, గజ్వేల్, జనవరి 05 :



సుప్రీం తీర్పు వెలువడిన వెనువెంటనే దేశంలో ఎవరు వర్గీకరణ కోసం స్పందించనప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో ఇప్పుడు నిర్వహించే గ్రూప్ వన్, గ్రూప్ 2 పరీక్షల అభ్యర్థులకు అమలు చేస్తానని చెప్పిన మాట మర్చిండని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది వ్యక్తులు పలుకుబడితో వర్గీకరణను అడ్డుపడుతున్నారని కృష్ణ మాదిగ పేర్కొన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్లో నిర్వహించిన మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనంకు మంద కృష్ణమాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ ఫలాలు పొందాలని రాజ్యాంగంలో రాసి ఉందని అన్నారు. కానీ దేశంలోని మూడు చట్ట సభల్లో మాలలే ఉన్నార న్నారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలోని చట్ట సభల్లో సైతం వెంకట స్వామి కుటుంబమే మూడు పదవుల్లో ఉందని తెలిపారు. ఎస్సి వర్గీకరణ హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో అమలు అవుతున్న తెలంగాణలో జరగడం లేదని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవి కోసం అమలు చేయడంలేదన్నారు. వర్గీకరణ చేయడం రాష్ట్రాలకు హక్కులేదని తెలిపిన సుప్రీం కోర్టు ఇప్పుడు ఏడు గురు జడ్జుల ధర్మాసనం రాష్ట్రాలకే వర్గీకరణ హక్కు ఉందని తెలిపిందని మంద కృష్ణ తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పిన సరే మేము వర్గీకరణకు అడ్డుపడుతాం అని కొన్ని పలుకుబడి శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. నాకు అన్ని రాజకీయ పార్టీల్లో ప్రధానమైన నాయకులతో వ్యక్తిగత సంబంధాలున్నాయి, నా కోసం ఏనాడు నాకోసం సంబదాలను ఉపయోగించుకోలేదని తెలిపారు. ఆర్ కృష్ణయ్య పదేళ్లలో మూడు పార్టీలు మార్చి పదవులు పొందారని చెప్పారు. ఏ పార్టీలో ఉన్న జాతీ మాదిగ బిడ్డల భవిష్యత్ కోసం హైదారాబాద్ లో జరగనున్న లక్ష డప్పులు వేయి గొంతికల కార్యక్రమానికి ఇంటికి ఒక దప్పుతో వచ్చి పాల్గొని ప్రపంచానికి మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.



## నూతన రజక సంఘం అధ్యక్షునిగా జూపల్లి అశోక్

■ రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

జయభేరి, జనవరి 5:

రజక సంఘం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కీసర గ్రామ రజక సంఘం అధ్యక్షుడు జూపల్లి అశోక్ అన్నారు. ఆదివారం కీసరలో గ్రామ రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జూపల్లి అశోక్ మాట్లాడుతూ రజక సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. రజకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యల సాధనకై అందరూ కలసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా రజక సంఘం ఉపాధ్యక్షుడిగా జూపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తంగళ్ళపల్లి భవాని శంకర్, జాయింట్ సెక్రటరీగా పిడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా జూపల్లి అశోక్, గౌరవ సలహాదారులుగా తంగళ్ళపల్లి కృష్ణ, జూపల్లి సాయిలు, జూపల్లి బిక్షపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర రజక సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ లయన్స్ క్లబ్ కు అవార్డుల పంట

■ రీజనల్ లో బెస్ట్ క్లబ్ అవార్డు
■ పది అవార్డులు పొందిన దేవరకొండ లయన్స్ క్లబ్
■ అవార్డులకు సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు
■ దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ




జయభేరి, దేవరకొండ :

అత్యుత్తమ సేవలు తోపాటు అన్ని రంగాలలో దేవరకొండ లయన్స్ క్లబ్ ను నిలబెడుతూ విద్యా వైద్య ఆరోగ్య సామాజిక రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ రీజియన్ లోనే బెస్ట్ క్లబ్ గా అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. రీజియన్ కాన్ఫరెన్స్ లయన్ గడ్డం ప్రదీప్ కుమార్ ఆర్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ కాన్ఫరెన్స్ ఆదివారం ధర్వేశిపురం లో నిర్వహించారు. రీజియన్ లోనే దేవరకొండ లయన్స్ క్లబ్ సుదీర్ఘకాలం తర్వాత రీజియన్ లో బెస్ట్ క్లబ్ అవార్డును బహుకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ తనకు సహకరించిన క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు అనతి కాలంలోనే దేవరకొండ నుంచి అవార్డులను పొందడం సంతోషంతో పాటు బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. మార్చి 23 వరకు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించడానికి తమ క్లబ్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. పేదవారి అవసరాలను గుర్తించి మారుమూల ప్రాంతాలకు సైతం లయన్స్ క్లబ్ వెళ్ళగలిగిందని తమ కాలపరిమితి వరకు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి వారిలో సేవ గుణం దాగి ఉంటుందని వారిని వారిలో ఉన్న సేవా గుణాన్ని వెలికి తీసి పేద ప్రజల వైపు మళ్ళించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య ,లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, లకుమారపు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలలయం నిర్మాణం విరాళం

■ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలంలోని జర్పుల తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జామాత ఆలయంకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఆలయకమిటి కి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తుల్జా మాత ఆశీర్వాదం కిషన్ నాయక్ కుటుంబంకు ఎల్లపుడు అమ్మవారి దీవెనలు ఉంటుంది అని ఆశీర్వదించినారు.

## మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్

■ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




జయభేరి, దేవరకొండ :

మహిళల్లో చైతన్యం నింపడమే ఇందిరా ఫెలోషిప్ ముఖ్య ఉద్దేశమని దేవరకొండ కాంగ్రెస్ నాయకురాలు నజ్మా బేగం పేర్కొన్నారు. పట్టణం లోని 11 వ వార్డులో ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని మహిళలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలను చైతన్యవంతులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యం అని అన్నారు. అందుచేతనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మహిళా శక్తి అభియాన్ వారికి సాధికారత కల్పిస్తుందని, 2023 అక్టోబర్ 14న రాహుల్ గాంధీ తొలిసారిగా ప్రారంభించారని అన్నారు. మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడమే కాకుండా ప్రతి రంగంలో తమదైన ముద్ర వేసేలా నాయకత్వ పాత్రలు పోషించేలా శిక్షణ ఇప్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## సీసీ రోడ్డు పనులలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

■ శ్రీనగర్ కాలనీలో 63 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల



జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో సుమారు 54 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు DE వెన్నెల గౌడ్, ఏఈ వినీత్ రావు సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ చేయాలని నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత పాటించని కాంట్రాక్టర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం కాలనీ వాసులు కార్పొరేటర్ కి ఎన్నో సంవత్సరాల నుంచి కలగా మిగిలిపోయిన సిసి రోడ్లు వేయించినందుకు అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో DE వెన్నెల గౌడ్, Ae వినీత్ రావ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కోకొండ జగన్ రామాంజనేయులు, శ్యామ్, నాగరాజు, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు కొండయ్య సభ్యులు, శ్రీహరి రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఐలయ్య, మనోహర్రావు, అంజయ్య, సత్యనారాయణ, నాగేశ్వర శర్మ, ఉపేందర్, లోకనాథం పాల్గొన్నారు.



## వైసీపీ హయాంలో రూ.600 కోట్ల ల్యాండ్ స్కామ్

■ చీమకుర్తి శ్రీకాంత్, రీతూ చౌదరిలపై సంచలన ఆరోపణలు

జయభేరి, విజయవాడ, జనవరి 5:

వైసీపీ హయాంలో ఏపీలో 600 కోట్లకు పైగా జరిగిన ల్యాండ్ స్కామ్ సంచలనంగా మారింది. గత 12 నెలలుగా ఏసీబీ నుంచి తప్పించుకుని తిరుగుతున్న సబ్ రిజిస్ట్రార్ ధర్మ సింగ్ ను పోలీసుల అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. గతంలో ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారుగా ధర్మ సింగ్ పనిచేశారు. వందల కోట్ల భూములను చీమకుర్తి శ్రీకాంత్ అనే వ్యక్తి పేరు మీదకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేపించారని ధర్మ సింగ్ ఆరోపించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. అయితే ఎవరు బెదిరించి ఆ స్థలాలను శ్రీకాంత్ పేరిట రిజిస్ట్రేషన్ చేపించారన్న కోణంలో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారుసబ్ రిజిస్ట్రార్ సింగ్ అరెస్టుతో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వైసీపీ హయాంలో మాజీ సీఎం వైఎస్ జగన్ సోదరుడు వైఎస్ సునిల్, జగన్ పీఏ నాగేశ్వర్ రెడ్డి, చీమకుర్తి శ్రీకాంత్ దందా చేశారని, శ్రీకాంత్ పేరిట ఆయన భార్య రీతూ చౌదరి పేరిట అక్రమ ఆస్తులు ఉన్నాయని సబ్ రిజిస్ట్రార్ ధర్మ సింగ్ ఆరోపించారు. వైసీపీ హయాంలో భారతీరెడ్డి బినామీ అయిన శ్రీకాంత్ అండ్ గ్యాంగ్ రెచ్చిపోయి అక్రమ రిజిస్ట్రేషన్లు చేపించుకున్నారని సంలచన విషయాలు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబు అంతటి నేతనే కేసుల్లో ఇరికించాం, నువ్వు మాకు ఒక లెక్కా అంటూ తనపై బెదిరింపులకు పాల్పడి అక్రమంగా భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ధర్మ సింగ్ లేఖలో పేర్కొన్నారు. వారు చెప్పిన పనులు చేయకపోవడంతో తాను ఇంట్లో లేని సమయంలో ఏసీబీ అధికారులు ఇళ్ల మీదకు పంపి మానసికంగా వేధించారు. తన కూతురు, అల్లుడు, బంధువుల ఇళ్ల మీదకు అధికారులను పంపి తనిఖీల పేరుతో వేధించారని రిటైర్డ్ అధికారి ఆరోపించారు. పరారీలో ఉన్న ధర్మ సింగ్ను గుంటూరు పోలీసులు అరెస్ట్ చేసి రహస్య ప్రాంతంలో విచారణ చేస్తున్నారని సమాచారం. బుల్లితెర నటి రీతూ చౌదరి, జబర్దస్త్ కామెడీ షో ద్వారా పాపులర్ అయ్యారు. అంతకుముందు ప్రదీప్ మాచిరాజు పెళ్లిచూపులు కార్యక్రమం ద్వారా ఆమెకు గుర్తింపు వచ్చింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫారిన్ టూర్ల ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే రూ. 600 కోట్ల ల్యాండ్ స్కాంలో రీతూ చౌదరి ఇరుక్కున్నారు. చీమకుర్తి శ్రీకాంత్ భార్య రీతూ చౌదరి పేరిట సైతం అక్రమ ఆస్తులున్నాయని ఇబ్రహీంపట్నం మాజీ సబ్ రిజిస్ట్రార్ ధర్మ సింగ్ చెబుతున్నారు. ఏపీలో ల్యాండ్ మాఫియాలో రీతూ చౌదరి హస్తం ఉందన్న ఆరోపణలు రావడంతో నటీనటులు షాకవుతున్నారు. ఇబ్రహీంపట్నం, విజయవాడలలో ల్యాండ్ రిజిస్ట్రేషన్లో శ్రీకాంత్, రీతూ చౌదరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కమెడియన్గా, బుల్లితెర నటిగా పేరు తెచ్చుకున్న రీతూ చౌదరి పేరు ల్యాండ్ మాఫియా కేసులో రావడం సంచలనంగా మారింది. వీరి వెనుక వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఉన్నారని.. ఏసీబీ విచారణలో వాస్తవాలు బయటకు రానున్నాయి.

## ఏపీలో ఎస్సీ లెక్కల మిస్సింగ్

జయభేరి, విజయవాడ, జనవరి 5:




ఆంధ్రప్రదేశ్ ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కసరత్తు గందరగోళంగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు నిర్వహించన కులగణన ఆధారంగా కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కసరత్తు చేయడం ఈ గందరగోళానికి కారణమైంది.2024 జనవరి మరియు ఫిబ్రవరి నెలలలో రాష్ట్రంలోని అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితులు తెలుసుకోడానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లతో సర్వే చేయించింది. ఈ సర్వేను వాలంటీర్లు డోర్ టు డోర్ తిరిగి చేయలేదని, వాళ్ళ పరిధిలో నివసించే వారి కుటుంబ వివరాలను వారికి తెలిసినంత వరకూ రాసుకున్నారని... ఒక మాదిరి చిన్న పట్టణాల నుండి పెద్ద పట్టణాల వరకూ అసలు ఎన్యూమరేషన్ చేయలేదని పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికలు సమీపించడంతో వైసీపీ ప్రభుత్వం ఈ సర్వే వివరాలను పబ్లిష్ చేయలేదు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ సర్వే లోని ఎస్సీ కులాల డేటాను తీసుకుని ఫిజికల్ కాపీలను ఆయా గ్రామ వార్డు సచివాలయాల వారీగా నోటీస్ బోర్డు లో డిసెంబర్ 26, 2024 న ప్రకటించి అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 31, 2024 లోపు తెలియచేయాలని అంటే 5 రోజుల సమయం ఇచ్చారు. దీనిపై ప్రచారం మాత్రం చేయలేదు. ఈ జాబితాలు ఎందుకు ప్రకటిస్తున్నారనే విషయంలో ప్రజలకు అవగాహన కల్పించలేదు.వైసీపీ హయంలో వాలంటీర్లు నిర్వహించిన సర్వే తప్పుల తడకగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా దళితుల్ని పెద్ద సంఖ్యలో క్రైస్తవులుగా నమోదు చేశారని, కుటుంబాల వారీగా కులాల నమోదు చేయడంలో ఉద్దేశపూర్వకంగా తప్పు ఎంట్రీ చేశారని, ఒక కులానికి బదులు ఇంకొక కులం రాశారని అసలు చాలా చోట్ల ఎన్యూమరేషన్ చేయలేదని గ్రామ వార్డు స్థాయిల నుండి ఫిర్యాదులు అందుతున్నాయి.మరోవైపు గత ఏడాది జనవరిలో నిర్వహించిన సర్వే నివేదికలను ఆయా గ్రామ వార్డు సచివాలయాల నోటీస్ బోర్డుల్లో ఉంచారనే సంగతి 90 శాతం మందికి తెలియదు. తమ వివరాలను తనిఖీ చేసుకున్న వారిలో కూడా అత్యధికంగా తప్పుగా నమోదు చేశారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి.తమ కులం, మతం వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని ఆయా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని అడుగుతుంటే వాటిని సరిచేయడానికి డాక్యుమెంట్స్ కావాలని, రుజువులు సమర్పించాలని సతాయిస్తున్నారని జనం వాపోతున్నారు.అసలు డోర్ టు డోర్ సర్వే తాము చేయలేదని తమకు తెలిసిన వివరాలను ట్యాబ్‌లలో నమోదు చేసినట్టు వాలంటీర్లు చెబుతున్నారు. కులాల వారీగా సర్వే చేయించిన అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆ సర్వేను పబ్లిష్ చేసే సాహసం కూడా చేయలేదు. అదే సర్వేఆధారంగా ఎస్సీ కులాల జనాభాను నిర్ధారణకు రావడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.2015 వ సంవత్సరంలో ఇదే ఎన్డీఏ ప్రభుత్వం జీఓ నెంబర్ 25 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల ఎస్సీ జనాభా లెక్కలను జిల్లాల వారీగా ప్రకటించి, ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ పథకాలను ఆయా ఎస్సీ ఉపకులాల జనాభా ప్రకారం అందించాలని నిర్ణయించింది. 2011 జనాభా లెక్కలను దీనికి ప్రాతిపదికగా తీసుకున్నారు. కుల గణన, అందులోనూ ఎస్సీల కుల గణన క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఆధారంగా చట్ట ప్రకారం సూచించబడిన అధీకృత సంస్థతో, నిర్దేశించిన విధివిధానాలతో, మల్టీ లెవెల్ క్రాస్ వెరిఫికేషన్ చేసి అభ్యంతరాలను స్వీకరించి, వైడ్ పబ్లిసిటీ ద్వారా అందరిలో అవగాహన కల్పించి చేయాల్సిన ప్రక్రియను చట్టబద్ధత లేని వాలంటీర్లతో నిర్వహించడం, ఎస్సీల జనాభా సంఖ్యను నిర్దేశించడానికి వాడటంపై అభ్యతంరాలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ సర్వే గణంకాలపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నారనే సమాచారం కూడా ప్రజలకు లేకపోవడాన్ని అయా వర్గాల ప్రజలు తప్పు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనాభా సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం, ప్రతి ఇంటిలో జనాభా వివరాలు మ్యాపింగ్‌లో నమోదై ఉండటంతో ప్రతి ఒక్కరికి ఆన్‌లైన్‌లో వాటిని స్వయంగా తనిఖీ చేసుకునే సదుపాయం కల్పించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

## హోమ్ మంత్రి పీఏ పై వేటు

జయభేరి, విజయవాడ, జనవరి 5:

ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వద్ద ప్రైవేటు పీఏగా పనిచేస్తున్న సంధు జగదీష్‌పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్‌ను ఆ పోస్టు నుంచి తొలగించారు. ఇక, బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం జగదీష్ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సెటిల్‌మెంట్ దందాలు కూడా చేస్తున్నారని కూడా పలువురు ఆరోపించారు. జగదీష్ వ్యవహారంపై ప్రభుత్వానికి, టీడీపీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. దీంతో జగదీష్ వేటు పడింది.ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వద్ద ప్రైవేటు పీఏగా పనిచేస్తున్న సంధు జగదీష్‌పై వేటు పడింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో జగదీష్‌ను ఆ పోస్టు నుంచి తొలగించారు. వివరాలు.. వంగలపూడి అనిత వద్ద జగదీష్ ప్రైవేటు పీఏగా పనిచేస్తున్నారు. అయితే జగదీష్‌పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సెటిల్‌మెంట్ దందాలు కూడా చేస్తున్నారని కూడా పలువురు ఆరోపిస్తున్నారు. పాయకరావుపేట నియోజకర్గంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు అనితను కలవడానికి వెళ్లిన సమయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే మంత్రి అనిత తర్వాత తానే అన్నట్టుగా జగదీష్‌వైఖరిపై టీడీపీ క్యాడర్ సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# మూవీభేరి

## అలాంటి ట్యాగ్స్ నేనివ్వను

'సినిమా ఒప్పుకున్న తర్వాత దర్శకుడిపై నమ్మకం పెట్టి ముందుకెళ్లాలి. అప్పుడే కథలోని పాత్రకు కనెక్ట్ కాగలం' అంటున్నది అందాలభామ త్రిప్తి డిమ్రీ. ఇటీవల తనిచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. ' 'యానిమల్' ఆఫర్ రాగానే దర్శకుడు సందీప్‌ని కలిశా. ఆయన నాకు కథ చెప్పలేదు. జోయా పాత్ర గురించే చెప్పారు. ఆ సినిమాకు ముందు నేను చేసినవన్నీ సున్నితమైన, పాజిటివ్ రోల్సే. 'యానిమల్'లో జోయా పాత్ర వాటికి పూర్తి భిన్నమైనది. తన మనసులో మోసం చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, ఫేస్‌లో దయ, సానుభూతి కనిపించాలని సందీప్ చెప్పారు. అది నాకు సవాలుగా అనిపించింది. వెంటనే ఓకే చేశాను. సందీప్‌ని నమ్మి ముందుకెళ్లాను. ఫలితం మీఅందరికీ తెలుసు. చాలామంది 'యానిమల్'కి స్త్రీ ద్వేష చిత్రంగా ట్యాగ్ ఇస్తున్నారు. నేనైతే ఒప్పుకోను. 'యానిమల్' అనేది ఓ క్యారెక్టరైజేషన్. దానిచుట్టూ కథ నడుస్తుంది. ఆ పాత్ర అలాంటి కథనే కోరుకుంటుంది. ప్రేక్షకులు కూడా ఆ క్యారెక్టర్‌కి కనెక్ట్ అయ్యారు కాబట్టే అంత హిట్ అయ్యింది' అని చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రి.



## హాట్ లుక్‌లో పొలిమేర నటి

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల. ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.



## బాలకృష్ణ 'డాకు మహారాజ్'

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా..సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహరాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com